రాగం : తాళం : గానం :

రచన : డా॥ యం. పద్మినీ దేవి సంగీతం : కె. రామాచారి

# 89. హృదయ

ప ॥ హృదయ వీణ పలికెరా మనోహరా

మధుర భావనా – మదిలో విరహ వేదనా ॥ హృదయ ॥

చ ॥ 1 రాగరవళి నీదు తలపు రమ్యమురళి నీ వలపు

అదే ప్రాణమై గానమై తానమై

కలవరించేనురా – ఏలరా

కలలలోన – కలతలోన – పలవరించె రారా ॥ హృదయ ॥

చ ॥ 2 వేసరిలిన నా మదిలో విరుల వాన కురియగా

ప్రియా – జాలమా పలుకవా కోపమా

విరహ వేదన తాళరా

కలలలోన కలతలోన పలవరించె – రారా ॥ హృదయ ॥